# కర్మాతీతస్థితిని పొందేటందుకు సర్ధుకునేశక్తి మరియు ఇముడ్చుకునే శక్తి అవసరం ......17-4-83

సర్వప్రాప్తులు మరియు సర్వశక్తులతో సంపన్నంగా చేసే సర్వశక్తివంతుడైన శివబాబా మాట్లాడుతున్నారు :-

మాటలకు అతీతమైన మీ శ్రేష్టస్థితిని అనుభవం చేసుకుంటున్నారా? ఆ శ్రేష్టస్థితి సర్వవ్యక్త ఆకర్షణలకు అతీతంగా శక్తిశాలిగా మరియు ప్రియంగా ఉంటుంది. ఒక సెకను ఈ శ్రేష్టస్థితిలో స్థితులైతే దీని ప్రభావం రోజంతా కర్మ చేస్తూ కూడా స్వయంలో విశేష శాంతిశక్తి యొక్క అనుభవం చేసుకుంటారు. ఈ స్థితినే కర్మాతీతస్థితి, బాబా సమానమైన సంపూర్ణస్థితి అంటారు. ఈ స్థితి ద్వారా ప్రతి కార్యంలో సఫలత యొక్క అనుభవం చేసుకుంటారు. ఈవిధమైన శక్తిశాలిస్థితిని అనుభవం చేసుకున్నారా? బ్రాహ్మణజీవితం యొక్క లక్ష్యమే కర్మాతీతస్థితిని పొందటం. కనుక లక్ష్యానికి చేరే ముందు ఇప్పటినుండి ఈ అభ్యాసంలో ఉన్నప్పుడే లక్ష్యానికి చేరుకోగలరు. ఈ లక్ష్యాన్ని పొందేటందుకు విశేషంగా స్వయంలో సర్ధుకునేశక్తి, ఇముడ్చుకునేశక్తి ఉండాలి. ఎందుకంటే వికారి జీవితంలో మరియు భక్తిజీవితంలో జన్మజన్మాంతరాలుగా బుద్ధి విస్తారంలో భ్రమించే సంస్కారం చాలా పక్కాగా అయిపోయింది. అందువలన అలా విస్తారంలో భ్రమించే బుద్ధిని సారరూపంలో స్థితులు చేయడానికి ఈ రెండు శక్తులు అవసరం. ఆది నుండి చూడండి - మీ దేహాభిమానం యొక్క విస్తారం ఎన్ని రకాలుగా ఉంది! దాని గురించి అయితే తెలుసు కదా! నేను పిల్లవాడిని, నేను యువకుడిని, నేను వృద్ధుడిని, నేను ఫలానా ఫలానా వృత్తిలో ఉన్నవాడిని ఈ రకంగా దేహస్మృతి యొక్క విస్తారం ఎంత ఉంది! తర్వాత సంబంధాలలోకి రండి. ఎవరి పిల్లవాడు, ఎవరి తండ్రి ఇలా ఎంత విస్తారమైన సంబంధాలు ఉన్నాయి! దీనిని వర్ణించవలసిన అవసరం లేదు ఎందుకంటే దీనిగురించి బాగా తెలుసు. అదేవిధంగా దేహపదార్థాల యొక్క విస్తారం కూడా ఎంత ఉంది! భక్తిలో అనేక రకాలైన దేవతలను సంతుష్టం చేయడానికి ఎంత విస్తారం ఉంది! లక్ష్యం అయితే ఒకరినే పొందాలి అని కానీ భ్రమించే సాధనాలు అనేకం. ఈ అన్ని రకాలైన విస్తారాన్ని సారరూపంలో తీసుకువచ్చేటందుకు సర్ధుకునేశక్తి మరియు ఇముడ్చుకునేశక్తి కావాలి. అన్ని రకాలైన విస్తారాన్ని ఒక మాటలో ఇమడ్చగలరు. అది ఏమిటి? బిందువు. నేను కూడా బిందువు, బాబా కూడా బిందువు. బాబా బిందువు అనే ఒక విషయంలోనే మొత్తం ప్రపంచం ఇమిడి ఉంది. ప్రపంచంలో కావలసినవి 1.సంబంధం 2.సంపద (ధనం) ఈ రెండు విశేషతలు బిందువైన బాబాలో ఇమిడి ఉన్నాయి. సర్వసంబంధాలు ఒకని ద్వారా అనుభవం చేసుకున్నారా? సర్వ సంపత్తిగా లభించిన సుఖం,శాంతి,సంతోషం కూడా అనుభవం చేసుకున్నారా లేక ఇప్పుడు అనుభవం చేసుకోవాలా? అంటే ఏమయ్యింది? విస్తారం సారంలో ఇమిడిపోయింది కదా! మిమ్మల్ని మీరు అడగండి - అనేకరకాలుగా విస్తారంలో భ్రమించే బుద్ధి సర్దుకునేశక్తి ఆధారంగా ఒకనిపై ఏకాగ్రం అయ్యిందా? లేక ఇప్పుడు కూడా ఎక్కడైనా విస్తారంలో భ్రమిస్తుందా? సర్దుకునేశక్తి మరియు ఇముడ్చుకునేశక్తిని ప్రయోగించారా? లేక కేవలం వాటి జ్ఞానం ఉంది అంతేనా? ఈ శక్తులను ప్రయోగం చేయటం వస్తే దాని గుర్తు ఏమిటంటే - సెకనులో బుద్ధి ఎక్కడ కావాలంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆ స్థితిలో స్థితులవ్వగలరు. ఎలా అయితే



Created by Universal Document Converter

స్థూలమైన వాహనానికి శక్తిశాలి బ్రేక్ ఉంటుంది కదా దాని ద్వారా ఒక సెకనులో వాహనాన్ని ఎక్కడ కావాలంటే అక్కడ ఆపవచ్చు, ఎటువైపుకి కావాలంటే అటువైపుకి తీసుకువెళ్ళవచ్చు. స్వయంలో ఈ శక్తిని అనుభవం చేసుకుంటున్నారా లేక ఏకాగ్రం అవ్వటంలో సమయం పడుతుందా? లేక వ్యర్ధం నుండి సమర్ధంలోకి బుద్ధిని స్థిరం చేయడానికి శ్రమ అనిపిస్తుందా? ఒకవేళ సమయం పడుతుంది లేక శ్రమ అనిపిస్తుంది అంటే ఈ రెండు శక్తులు లోపంగా ఉన్నట్లుగా అర్ధం చేసుకోండి. సంగమయుగీ బ్రాహ్మణజీవితం యొక్క విశేషతయే - సారరూపంలో స్థితులై సదా సుఖం, శాంతి, సంతోషం, జ్ఞానం, ఆనందం యొక్క ఊయలలో ఊగటం. సర్వప్రాప్తుల యొక్క సంపన్న స్వరూపం యొక్క అవినాశి నషాలో స్థితులవ్వండి. సదా ముఖంలో ప్రాప్తియే ప్రాప్తి, సంపన్నస్థితి యొక్క మెరుపు మరియు నిశ్చయం కనిపించాలి. స్థూలధనంతో సంపన్నంగా ఉండే, వినాశిరాజ్యం చేసే రాజులలో కూడా ద్వాపరయుగం ఆది నుండి ఆ మెరుపు కనిపించేది. ఇదయితే అవినాశి ప్రాప్తి. కనుక ఈ ఆత్మిక మెరుపు మరియు ముఖంలో ఎంతగా కనిపించాలి! ఇలా అనుభవం చేసుకుంటున్నారా? లేక కేవలం అనుభవం విని సంతోషపడుతున్నారా? పాండవసేన విశేషమైనవారు కదా! పాండవసేనను చూసి చాలా సంతోషిస్తున్నారు కానీ పాండవుల యొక్క విశేషత సదా శక్తివంతంగా చూపిస్తారు, బలహీనంగా కాదు. మీ స్మృతిచిహ్న చిత్రం చూసారు కదా! చిత్రంలో కూడా మహావీరులుగా చూపిస్తారు కదా! కనుక బాప్‌దాదా కూడా పాండవులను విశేషరూపంతో, సదా విజయీగా, సదా బాబాకి సహయోగిగా అంటే పాండవపతికి సహయోగిగా, బాబా సమానంగా మాస్టర్‌సర్వశక్తివాన్ స్థితిలో సదా ఉండాలి అని ఇదే విశేష స్మృతి యొక్క వరదానం ఇస్తున్నారు. భలే క్రొత్తవారు కూడా వచ్చారు కానీ కల్పపూర్వం యొక్క అధికారి ఆత్మలు అందువలన సదా మీ యొక్క సంపూర్ణ అధికారాన్ని పొందవలసిందే - ఈ నిశ్చయం మరియు నషాలో సదా ఉండండి. అర్ధమైందా!

సదా సెకనులో బుద్ధిని ఏకాగ్రం చేసి సర్వప్రాప్తులను అనుభవం చేసుకుని, సదా సర్వప్రాప్తులను సమయానుసారం ప్రయోగంలోకి తీసుకువస్తూ, సదా ఒకే బాబాలో మొత్తం ప్రపంచాన్ని అనుభవం చేసుకునేవారికి, ఈవిధమైన సంపన్న మరియు సమానమైన శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం యొక్క ప్రభుఫలం తినటం ద్వారా సర్వప్రాప్తులు లభిస్తాయి ....... 19-4-83

కర్మయోగం యొక్క శిక్షణ ఇచ్చేటువంటి, సర్వస్నేహి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క సర్వస్నేహి పిల్లలకు స్నేహం యొక్క బదులు ఇచ్చేటందుకు, కలయిక జరుపుకునేటందుకు, స్నేహానికి ప్రత్యక్షఫలం ఇచ్చేటందుకు, స్నేహం యొక్క శ్రేష్టభావనకు ఫలం ఇచ్చేటందుకు పిల్లల సంఘటనలోకి వచ్చారు. భక్తిలో కూడా స్నేహం మరియు భావన భక్తి ఆత్మ రూపంలోనే ఉండేది. భక్తి రూపంలో భక్తి ఉండేది కానీ శక్తి లేదు. స్నేహం ఉండేది కానీ గుర్తింపు మరియు సంబంధం శ్రేష్టంగా లేదు. భావన ఉండేది కానీ అల్పకాలిక కోరికతో నిండిన భావన ఉండేది. ఇప్పుడు కూడా స్నేహం మరియు భావన ఉంది కానీ సమీప సంబంధం ఆధారంగా


Created by Universal Document Converter